

# క్షమించే దేవుడు

మానవుడు పుణ్యకార్యాలతో, దానధర్మాలతో, జపతపాలతో పాప క్షమాపణ పొందాలని ప్రయత్నిస్తాడు. అయితే మానవుని పాపాలన్నీ దేవుని దగ్గరే సంపూర్ణ క్షమాపణ పొందితీరాలి.

## పాప క్షమాపణ అవసరత

దేవుని ఆజ్ఞను అతిక్రమించి చేసే ప్రతి పనీ పాపం అవుతుంది. పాపం చేసే ప్రతివాడూ పాపానికి దాసుడు. మనిషి పాపాలన్నింటికీ దేవుని దగ్గర సంపూర్ణ క్షమాపణ దొరుకుతుంది. ఆ పాపాలను క్షమించే దేవుడు ఒక్కడే. ఆయనే ప్రభువైన యేసుక్రీస్తు – రోమా 3:29

## యేసుప్రభువు ద్వారానే పాపక్షమాపణ

మానవుని క్షమాపణ క్రీస్తు ద్వారానే కలుగుతుంది. ఒకడు నిరుపేదయై అప్పు తీర్చలేనపుడు, ఆప్తుడొకడు ఆ రుణాన్ని చెల్లించి, రుణపత్రాన్ని రద్దుచేసి అతనికి రుణవిముక్తి కలిగించాడు.

అలాగే యేసుప్రభువు సిలువ బలియాగంలో పాపి పొంద వలసిన శిక్షను భరించి, తాను చిందించిన రక్తం ద్వారా పాప రుణాన్ని తీర్చివేశాడు. ఎఫెసీ 2:7; కొలస్సీ 1:15; రోమా 5:8. యేసుప్రభువు మరణాన్ని జయించి తిరిగి లేచి నేటికీ సజీవునిగా ఉంటూ, ఆయనను నమ్ముకొనే ప్రతివారి పాపాలను క్షమిస్తున్నాడు.



## పాప క్షమాపణ అనుభవం

ఈ అనుభవం ఎలా కలుగుతుంది? పాపినైన నన్ను కరుణించమని పలికే ప్రతివారి ప్రార్థన, సజీవుడైన యేసు ప్రభువు వింటాడు. హృదయాంతరంగంలో ప్రభువైన యేసును నమ్మే ప్రతివారిని, యేసు ప్రభువు సిలువలో చేసిన కరుణా కార్యాన్నిబట్టి కనికరించి వారి పాపాలను క్షమిస్తాడు. ఈ అనుభవం ఆయనను నమ్ముకొనే ప్రతివారికీ కలుగుతుందని దేవుని వాక్యమైన బైబిలు తెలుపుతున్నది.

*"అయితే ఆయనను స్వీకరించినవారికి – అంటే, ఆయన పేరుమీద నమ్మకం ఉంచినవారికి – దేవుని సంతానం కావడానికి ఆయన అధికారమిచ్చాడు" – యోహాను 1:12*

*"అందుచేత సహోదరులారా, ఈ విషయం మీకు అర్థం కావాలని కోరుతున్నాం – యేసుద్వారానే మీకు పాపక్షమాపణ దొరుకుతుందని ప్రకటిస్తున్నాం" – అపొ.కా. 13:38*

"నేను మంచిగానే ఉంటున్నాను గదా, నాకు క్షమాపణ ఎందుకు?" అంటారు కొందరు. "నేను చేసే తప్పు వలన ఎవరికీ నష్టం లేదు కదా" అంటారు మరికొందరు. "నేను ఎవరికో ద్రోహం చేసే ఆ వ్యక్తి నన్ను క్షమించాలి గానీ, దేవుడు క్షమించడం దేనికీ?" అని మరికొందరు అంటారు. అయితే దేవుడిచ్చిన ఏ ఒక్క ఆజ్ఞను మీరినా అది పాపమే

అని బైబిలు చెబుతున్నది. సాటి మనిషిపట్ల చేసే పాపం దేవునికి వ్యతిరేకంగా చేసినట్టే. దేవుని స్థానంలో మరి దేనిని ఉంచినా, మరి దేనికి ప్రాధాన్యతనిచ్చినా అది పాపమే.

కోపంగా పలికే ఒక్క మాట, దుర్మార్గంగా చూసే ఒక్క చూపు పాపాల కోవకే చెందుతాయి. మనుషుల్లో పాపరహితుడనేవాడు ఒక్కడూ లేడు. మానవ నైజమే పాపంతో నిండి పోయి ఉంది. మానవ హృదయం చాలా మోసకరమైనది. మనిషి స్వభావమే పాపం.

ఇలాటి మనిషికి క్షమాపణ నివ్వడానికి దేవుడు ఇష్టపడుతున్నాడు. దానికోసం తగిన ఏర్పాటు కూడా చేశాడు. మనుషులందరి పాపాలకై శిక్ష తనపై వేసుకుని భరించడానికి యేసుక్రీస్తు ఈ లోకానికి వచ్చాడు. "నా పాపం కోసం క్రీస్తు తన మరణం ద్వారా పరిహారం చెల్లించాడు" అని కేవలం నమ్మకం ఉంచితే చాలు. నమ్మకం ఉంచుతావా?

**క్రైస్తవ సత్య గ్రంథశాల**

**ప్యాడిసన్‌పేట, తెనాలి–522 201**

**Christian Truth Book Room,** Paddisonpet, Tenali–522 201

Telugu-112 "God Who Forgives"